నమస్తే తెలంగాణ
# నిజామాబాద్
5 | నిజామాబాద్, మంగళవారం 9 జనవరి 2024 | NIZAMABAD

## అమరజవాన్ కుటుంబానికి ఆర్థికసాయం


చెక్కును అందజేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ స్పోర్ట్స్,జనవరి 8: ఆర్మీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు సైనికుల కుటుంబ సభ్యులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మం తు ఆర్థికసాయం అందజేశారు. చెవుల ప్రశాంత్, గంగాప్రసాద్, ఈగ జైపా ల్ విధి నిర్వహ ణలో మరణించగా, వారి కుటుంబసభ్యు లకు ఆర్థిక సాయం అందజేసినట్లు ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి తెలి పారు. సైనిక సంక్షేమ శాఖ సంచాలకుడు, రిటైర్డ్ కల్నల్ రమేశ్‌కుమార్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే నుంచి ఒక్కొక్కరికీ రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం మంజూరు చేయగా, ఆ చెక్కులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సోమవారం అందజేశారు.



## శరణు మల్లన్నా..

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో మల్లన్నజాతర వైభవంగా కొనసాగుతున్నది. సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరూ మల్లన్నను స్మరిస్తూ అగ్నిగుండాలను దాటారు.

– కామారెడ్డి, జనవరి 8


తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేదికపై ఎమ్మెల్సీ కవిత, ఎంపీ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పోచారం, వేముల, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల, బాజిరెడ్డి, జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

# ఐక్యంగా సత్తా చాటాలి

- హాజరైన నిజామాబాద్, జగిత్యాల ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు
- ఏడు నియోజకవర్గాలకు చెందిన నేతలతో ప్రత్యేకంగా కేటీఆర్ భేటీ
- హాజరైన కల్వకుంట్ల కవిత, పోచారం శ్రీనివాస రెడ్డి, వేముల, ఇతర ముఖ్య నాయకులు

**వచ్చే పార్లమెంట్** ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సత్తా చాటేందుకు బల మైన వ్యూహాలను రచిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన అనుభ వాలను దృష్టిలో పెట్టుకొని గెలుపే లక్ష్యంగా లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలను నిర్వ హిస్తున్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ నేతృత్వంలో జరుగు తున్న సమీక్షల్లో లోతుగా చర్చ జరు గుతున్నది. కిందిస్థాయి నేతలందరి తోనూ లోటుపాట్లపై చర్చిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనేం దుకు పకడ్బందీ వ్యూహాలకు పదును పెడుతున్నారు. 2014లో 11, 2019లో 7 స్థానాల్లో బీఆర్ఎస్ విజయదుందుబి మోగించింది. అదే స్ఫూర్తితో ఈసారి కూడా లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేలా బీఆర్ఎస్ అడుగులు వేస్తున్నది. లోక్‌సభ ఎన్ని కల్లో అత్యధిక స్థానాల్లో గులాబీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయా లని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, జనవరి 8
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

లోక్‌సభ ఎన్నికలు 2014లో నిజామాబా ద్‌లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి కల్వ కుంట్ల కవిత గెలుపొందారు. అనంతరం 2019లో కాంగ్రెస్, బీజేపీల అనైతిక రాజ కీయ ఒప్పందాలతో బీఆర్ఎస్ ఓటమి చెందింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేరుగా బీజేపీతో ములాఖత్ కావడమే ఇందుకు నిదర్శనం. జాతీయ పార్టీలైన ప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో ఆయా ప్రాంతాల్లో పరస్పర సహ కారం ధోరణితో అవలం భిస్తూ ఈ రెండు పార్టీలు ప్రజలను మభ్యపెడు తున్నాయి. బయటికి కొట్లాడుకున్నట్లు గానే కనిపిస్తున్నప్ప టికీ అవసరం ఉన్న చోట పరస్పరం సహకారం చేసుకో వడం కాంగ్రెస్, బీజేపీలకు అల వాటే అన్నది నిజా మాబాద్ లోక్‌సభ ఎన్నికలే స్పష్టం చేశాయి. ఈసారి జరుగ బోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ద్వంద నీతిని ప్రజలంతా గమనించిన దరిమిలా బీఆర్ఎస్ వైపే జనాలంతా ఉన్నారు. అసెంబ్లీ ఎన్ని కల్లో బీఆర్ఎస్‌కు అధికారం చేజారినప్పటికీ ప్రజలంతా ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పట్టం కట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరి ధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బాల్కొండ, కోరుట్ల, జగిత్యాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. మిగిలిన నాలుగు చోట్ల 2 కాంగ్రెస్, 2 బీజేపీ గెలి చింది. బలాబలాల రూపంలోనూ ఇక్కడ బీఆర్ఎస్‌కే అత్యధికంగా ఓటు షేరింగ్ ఉన్నందున ప్రజల తీర్పు మాత్రం గులాబీ పార్టీకే అనుకూలంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పసుపు బోర్డు విష యంలో పూటకో నాటకం ఆడుతూ రైతు లను బీజేపీ మభ్యపెట్టడం మూలంగా వారంతా కమలం పార్టీపై ఆగ్రహంతో ఉన్న సంగతి తెలిసిందే. ఐక్యంగా ఈ ఎన్నికల్లో కదం తొక్కి నిజామాబాద్ లోక్‌సభ స్థానాన్ని బీఆ

### నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గంపై సమీక్ష

ర్ఎస్ కైవసం చేసుకోవాలని సమీక్షలో పలు వురు వెలిబుచ్చారు.

**త్యాగాల చరిత్ర బీఆర్ఎస్‌ది...**

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతికూల ఫలి తాలు వచ్చినంత మాత్రాన భారత రాష్ట్ర సమితి చిన్నదై పోదన్న అభిప్రాయం సమావేశంలో సర్వత్రా వ్యక్తమైంది. ఉద్యమాలు, పోరా టాలు, త్యాగాల చరిత్ర కలిగిన బీఆ ర్ఎస్ పార్టీ కొద్దిరో జుల్లోనే రెట్టించిన ఉత్సాహంతో ప్రజ లకు కొండంత అండగా నిలవడం ఖాయం. రాబోయే పార్లమెంట్ ఎన్ని కల్లో బీఆర్ఎస్‌కు మంచి విజయాన్ని కట్టబెట్టాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ చేయా ల్సిందల్లా కార్యకర్తలకు తామున్నామనే భరోసా ఇవ్వడం. అదే భరోసాను కల్పిస్తూ లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్షలను అధిష్టానం నిర్వహిస్తున్నది. పార్టీని పునర్ని ర్మాణం చేసుకుంటూ, సంస్థాగతంగా మరిం త బలోపేతమవుతూ కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీని అజేయశక్తిగా నిలబెట్టేందుకు ప్రతి గులాబీ సైనికుడు పాటుపడేలా ముఖ్య నేత లంతా దిశానిర్దేశనం చేస్తున్నారు. 2001లో పార్టీ పుట్టిన్నాడు కేసీఆర్ ఒక్కడై బయల్దేరి, రాదనుకున్న తెలంగాణను సాధించి చూపిం చారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డారు. ఇప్పుడీ ఎన్నికల్లో ఎదురైన ఓటమితో కుంగిపోవడం అంటూ ఉండదన్న సంకేతాలను శ్రేణులకు బీఆర్ఎస్ ముఖ్య నాయకత్వం స్పష్టంచేసింది. ఆశిం చిన ఫలితాలు రానందునా ఎవ్వరూ కుంగి పోకూడదని హితబోధ చేశారు.

లోక్‌సభ ఎన్ని కల్లో త్రిముఖ పోరు ఉంటుందని, గట్టిగా పోరాడితే ఎన్నికల్లో విజయం సాధిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బీఆర్ఎస్ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ నియోజకవ ర్గంపై సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్య నేతల అభిప్రాయాలను తీసుకున్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, కల్వకుంట్ల సంజయ్, ఎంపీ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మె ల్యేలు బిగాల గణేశ్ గుప్తా, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, అయేషా ఫాతిమా, రాంకిషన్‌రావు, రాజేశ్వర్ రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలి చేందుకు కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను పక్కదారి పట్టించిందన్నారు. అప్పులు, శ్వేత పత్రాలు అంటూ అభయహస్తం హామీ లను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపుని చ్చారు.

**గట్టిగా పోరాడితే విజయం మనదే...**


సమావేశానికి హాజరైన నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు

## ఎల్లారెడ్డిలో న్యాక్ బృందం

**దవాఖాన భవన నిర్మాణం పరిశీలన**



ఎల్లారెడ్డి వంద పడకల దవాఖాన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న న్యాక్ బృందం సభ్యులు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 8: ఎల్లారెడ్డి పట్ట ణంలో చేపట్టిన వంద పడకల దవాఖాన భవన నిర్మాణంలో నాణ్యతను హైదరాబాద్ నుంచి వచ్చిన న్యాక్ బృందం సభ్యులు సోమ వారం పరిశీలించారు. నిర్మాణ పనుల్లో భాగంగా పిల్లర్లు, స్లాబ్, ఫ్లోరింగ్‌లలో వాడిన కంకర, ఇసుక, ఐరన్, సిమెంట్ శాతం, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరి శీలించి, కంకర, ఇసుక శాంపిల్స్‌ను సేకరిం చారు. సూచించిన కొలతల ప్రకారం నిర్మా ణం జరుగుతుందా లేదా విషయంపై ఆరా తీశారు. బృందంలో న్యాక్ సభ్యుడు ఈఈ జైపాల్, మెడికల్ అండ్ హెల్త్ ఈఈ కుమార్, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

## ఏసీబీ వలలో ట్రాన్స్‌కో ఏఈ

**కాంట్రాక్టర్‌కు డబ్బుల డిమాండ్**

**రూ.12,500 లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం**


వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ఆనంద్

కామారెడ్డి, జనవరి 8: వాహనాల అద్దె డబ్బుల బిల్లులు చెల్లించేందుకు కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకుంటూ కామారెడ్డి ట్రాన్స్‌కో ఏఈ రాజు ఏసీబీ వలకు సోమవారం చిక్కాడు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. భైరవస్వామి అనే వ్యక్తికి రెండు వాహనాలు ఉన్నాయి. ఆ వాహ నాలను ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌కు నడిపించేం దుకు నెలకు ఒక్కో వాహనానికి రూ.61వేల అద్దెతో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ బిల్లు లను ట్రాన్స్‌కో ఏఈ రాజు ప్రాసెస్ చేసి ఫార్వర్డ్ చేయాల్సి ఉంటుంది. మూడు బిల్లు లకు రూ.12,500 డిమాండ్ చేయగా భైరవ స్వామి ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం తాను అడిగిన డబ్బులను తన స్నేహి తుడు సంతోష్ అనే వ్యక్తికి ఓ జిరాక్స్ సెంట ర్‌లో ఇవ్వాలని భైరవస్వామికి ఏఈ రాజు సూచించాడు. సంతోష్‌కు డబ్బులు ఇస్తుం డగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. ఏఈ రాజు, అతని స్నేహితుడు సంతోష్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలి పారు. ఆయన వెంట ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు నాగే శ్వర్, శ్రీనివాస్ ఉన్నారు.

మరిన్ని జిల్లా వార్తలు 8లో..



## హోరా హోరీగా..

**కొనసాగుతున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలు**

**కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్** ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ స్థాయి అండర్- 17 బాలుర కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా సోమవారం మొత్తం 16 జట్లు పోటీపడ్డాయి.ఇందులో కేరళ వర్సెస్ ఉత్తరప్రదేశ్ మధ్య పోటీ జరగగా 12 పాయింట్లతో ఉత్తరప్రదేశ్ గెలుపొందింది. హిమాచల్ ప్రదేశ్ వర్సెస్ కర్ణాటక పోటీ పడగా 8 పాయింట్లతో కర్ణాటక విజయం సాధించింది. తెలంగాణ వర్సెస్ ఉత్తరఖాండ్ పోటీ పడగా మ్యాచ్ టైగా ముగిసింది.కేంద్రీయ విద్యాలయం వర్సెస్ ఢిల్లీతో పోటీపడగా 14 పాయింట్ల తో ఢిల్లీ విజయం సాధించింది.

–కామారెడ్డి, జనవరి 8

## కుక్కల దాడిలో బాలుడి మృతి

మాక్లూర్, జనవరి 8: మండలంలోని కల్లడి గ్రామానికి చెందిన బండారి హర్షవర్ధన్ (5) కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం..కల్లడికి చెందిన బండారి మధు- రజని దంప తులకు ఇద్దరు కుమారులు హర్షవర్ధన్, బిట్టు ఉన్నారు. పెద్ద కుమా రుడు హర్షవర్ధన్ తన తాత ధర్మయ్యతో కలిసి డిసెంబర్ 25న పంట పొలాలకు వెళ్లి ఆడుకుంటుండగా రెండు కుక్కలు దాడి చేశాయి. దీంతో హర్షవర్ధన్‌కు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబీకులు వెంటనే జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ వాంతులు చేసుకోవ డంతో ఆదివారం మళ్లీ దవాఖానకు తీసుకె ళ్లగా.. వైద్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో హర్షవర్ధన్‌ను రాజధా నికి తరలిస్తుండగా మార్గమధ్యంలో తుప్రాన్ వద్ద వాంతులు చేసుకున్నాడని, హైదరాబాద్‌కు చేరుకోకముందే మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



హర్షవర్ధన్(ఫైల్)

## ట్రాఫిక్ చలానా...

# వద్దు ఇక ఆందోళన

**చెల్లించేందుకు రేపటివరకు గడువు**

- పెండింగ్ చలాన్లపై భారీ డిస్కౌంట్
- జిల్లాలోని వాహనదారులకు ఊరట
- జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల వాహనాలపై కేసులు
- పేరుకుపోయిన రూ.9 కోట్లకు పైగా బకాయిలు
- ఇప్పటివరకు మూడు కోట్ల వరకు వసూలు



**సాంకేతిక** పరిజ్ఞానం అందు బాటులోకి రావడం, ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ డంతో ఉల్లంఘనలకు పాల్పడేవా రిని గుర్తించి చలానాలు విధిస్తు న్నారు. ఇలా విధించిన చలానాలు సకాలంలో చెల్లించకపోవడంతో భారీగా పేరుకుపోయాయి. దీంతో వారికి ఊరట కల్పిస్తూ ప్రభుత్వం డిసెంబర్ 28న భారీ డిస్కౌంట్‌ను ప్రకటించింది. దీంతో పెద్ద మొత్తంలో చలాన్ల ఫైన్ ఉన్న వాహ నదారులు డిస్కౌంట్‌తో ఫైన్ చెల్లించే అవకాశం రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ డిస్కౌంట్ ఆఫర్ ఈ నెల 10వరకు మాత్రమే ఉండడంతో బకాయిలు చెల్లించేందుకు వాహనదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. మీ సేవ, ఈ సేవ కేంద్రాలతోపాటు ఆన్‌లై న్ లో సైతం ఈ చలానా చెల్లించే అవకా శాన్ని ప్రభుత్వం కల్పిం చింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ బంపర్ ఆఫర్‌తో సుమారు 2 లక్షల వాహనదారులకు ప్రయోజనం కలుగనున్నది. హెల్మెట్ ధరించకపో వడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్స్, నంబర్‌ప్లేట్ లేకుండా వాహనం నడపడం, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయడం, ఇన్సూ రెన్స్ లేకపో వడంతోపాటు ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, రాంగ్ రూట్‌లో వాహనం నడపడం తదితర నిబం ధనలు ఉల్లంఘించినందుకు జరి మానా విధించారు. వీరందరికీ రాయి తీతో కూడిన బకాయిలు చెల్లించే అవకాశం లభించడంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

**ట్రాఫిక్ నిబంధనలు** ఉల్లంఘించి, జరిమానాలు ఎదుర్కొంటున్న వాహనదారులకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన సంవత్సరం నేపథ్యంలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై భారీ రాయితీ ప్రకటించింది. ఈ ప్రకటన వాహనదారులకు కొంత ఊరట కలిగించింది. డిసెంబర్ 26 నుంచి ఈ నెల10 వరకు ఆన్‌లైన్‌లో పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు పోలీసులు అధికారులు తెలిపారు.టూ/త్రీ వీలర్ వాహనదా రులకు జరిమానా చెల్లింపులో 80 శాతం, కార్లు, భారీ వాహనాలకు 60 శాతం, ఆర్టీసీ వాహనా లకు 90 శాతం రాయితీ ప్రకటించారు. నిర్ణీత వ్యవధిలో చలానాలు చెల్లించేవారికే ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

–నిజామాబాద్ క్రైం,జనవరి 8

### జిల్లావ్యాప్తంగా రూ.14.15 కోట్లకుపైగా బకాయిలు..

జిల్లా వ్యాప్తంగా నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న 3, 34,644 మంది వాహనదారులపై పోలీసులు కేసులు నమోదు చేశారు.వీరికి సంబంధించి గత డిసెంబర్ 27 నాటికి రూ.14.15కోట్లకు పైగా జరిమానా బకాయిలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఇందులో నుంచి డిసెంబర్ చివరి వరకు సుమారు 35 శాతం జరిమానా వసూలై నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

### కొనసాగుతున్న జరిమానాల చెల్లింపు

ప్రభుత్వం డిస్కౌంట్‌లో కూడిన ఆఫర్ ప్రకటించడంతో వాహనదా రులు పెండింగ్ జరిమానాలు చెల్లించేందుకు ముందుకువస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 8 వరకు సుమారు రూ.3 కోట్ల వరకు పెండింగ్ చలాన్లు వసూలైనట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. జిల్లా వ్యాప్తంగా ఈ-చలానా జరిమానాలు మరో రూ.6 కోట్ల వరకు ఉంటాయని పేర్కొన్నాయి.

### భారీ ఆఫర్‌పై విస్తృత ప్రచారం

పెండింగ్ చలాన్ల వసూలు కోసం పోలీసు యంత్రాంగం వినూత్న ప్రచారం చేపట్టింది. మునుపెన్నడూ లేని విధంగా జరిమానాను రాబట్టేందుకు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నది. జిల్లా వ్యాప్తంగా ప్రధానకూడళ్లు, జంక్షన్లలో పెండింగ్ చలానా చెల్లించడానికి ప్రభుత్వం కల్పించిన డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలంటూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రంలోని ప్రధానప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు మైక్‌ల ద్వారా ప్రచారం చేస్తుండడం విశేషం